ప్రజాశక్తి

మంగళవారం 4 మార్చి 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విజేత శ్రీనివాసులు నాయుడు

◆ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో పిఆర్‌టియు అభ్యర్థి గెలుపు

◆ టిడిపి, జనసేన బలపరిచిన రఘువర్మ ఓటమి ◆ టీచర్లలో అధికార పార్టీపై వ్యతిరేకత

విజయ సంకేతం చూపుతున్న గాదె శ్రీనివాసులు నాయుడు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం గెలుపు విషయంలో ఉత్కంఠ వీడింది. అధికారంలో ఉన్న తెలుగుదేశం, జనసేనకు ఈ ఎన్నికల్లో గురువులు గట్టి గుణపాఠం నేర్పినట్టయింది. ఆ పార్టీలు బలపరిచిన ఎపిటిఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మను టీచర్లు ఓడించారు. పిఆర్‌టియు అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడుకు విజయం అందించారు. తాజా గెలుపుతో ఆయన మూడోసారి మండలిలో అడుగుపెట్టనున్నారు.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిచిన టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు తొలినుంచీ రఘువర్మకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. ఆ తరువాత టిడిపి, జనసేన ప్రజాప్రతినిధులంతా పాఠశాలలకు వెళ్లి మరీ ప్రచారం నిర్వహించారు. అయినప్పటికీ అత్యధిక మంది ఉపాధ్యాయులు రఘువర్మవైపు కన్నెత్తి చూడలేదు. రెండో ప్రాధాన్య ఓట్ల లెక్క తేలేసరికి తుదకు 710 ఓట్ల ఆధిక్యతతో గాదె టీచర్ ఎమ్మెల్సీ విజేతగా నిలిచారు.

తొలి రౌండ్ నుంచీ గాదె ఆధిక్యం

ఈ ఎమ్మెల్సీ స్థానానికి పోలైన 20,791 ఓట్ల లెక్కింపు ప్రక్రియ విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ కాలేజీలోని ట్రిపుల్ 'ఇ' విభాగంలో ఉదయం 8 గంటల నుంచి సాగింది. పోలైన వాటిలో చెల్లనవి 656 ఉన్నాయి. దీంతో 20135 ఓట్లను పరిగణనలోకి తీసుకున్న అధికారులు లెక్కింపు కొనసాగించారు. సాయంత్రం 7.30 గంటల వరకూ 8వ రౌండ్ ముగిసేనాటికి పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరికి 5900 ఓట్లు (ఎలిమినేట్ అయ్యారు), పిఆర్‌టియు అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడుకు 7272 ఓట్లు, టిడిపి, జనసేన మద్దతునిచ్చిన ఎపిటిఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు 6905 ఓట్లు పోలయ్యాయి. 9వ రౌండ్ (ఆఖరి రౌండ్)లో గాదె శ్రీనివాసుల నాయుడుకు 9237, పాకలపాటి రఘువర్మకు 8527 ఓట్లు దక్కి మొదటి, రెండో స్థానాల్లో నిలిచారు. దీంతో 20135 ఓట్లను లెక్కించినట్టయింది. 710 ఓట్ల (రెండో ప్రాధాన్యత)తో గాదె గెలుపొందారు. తొలి రౌండ్ నుంచీ గాదె శ్రీనివాసులునాయుడు మొదటి ప్రాధాన్య ఓటులో అగ్రభాగాన నిలుస్తూ వచ్చారు. ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పది మంది బరిలో నిలిచినా పై ముగ్గురి మధ్యనే పోటీ నడిచింది. అభ్యర్థుల్లో 15 ఓట్లలోపు వచ్చిన వారిలో పద్మావతి, శివప్రసాద్ ఉన్నారు.

చెల్లని ఓట్లుపై చర్చ

పోలైన వాటిలో మిగతా 2లో..

గోవాడ సుగర్స్‌కు సహకారలేమి

ఆందోళనకు దిగిన చెరుకు రైతులు (ఫైల్ ఫొటో)

◆ పాత యంత్రాలతో క్రషింగ్ సమస్యలు

◆ తరుచూ మొరాయింపు

◆ ఆధునికీకరించని ప్రభుత్వం

◆ పెరుగుతున్న బకాయి

◆ ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో చోడవరం (గోవాడ) సహకార చక్కెర ఫ్యాక్టరీకి ప్రభుత్వ సహకారం కరువైంది. తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీల క్రషింగ్ నిలిపివేసినట్లే భవిష్యత్‌లో గోవాడ ఫ్యాక్టరీని నిరుపయోగంగా తయారుచేసి మూసివేయాలని సర్కారు చూస్తోంది. రోజుకు 4 వేల టన్నుల చెరుకు క్రషింగ్ స్థాపక సామర్థ్యం కలిగిన గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ప్రస్తుతం సగటున రోజుకు 1500 టన్నులకు మించి క్రషింగ్ చేయలేని దుస్థితికి చేరింది. పాత యంత్రాలు కావడంతో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. దీనికితోడు చెరుకు పిప్పి కొరత వల్ల క్రషింగ్ నిలిపివేయడంతో రైతులు బళ్లు, ట్రాక్టర్లు, లారీలతో రోజుల తరబడి నిరీక్షించాల్సివస్తోంది. ఎండలో చెరుకు వుండడంతో రికవరీ శాతం పడిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొద్ది రోజుల క్రితం ఫ్యాక్టరీ వద్ద భారీ నిరసన తెలిపినా ప్రభుత్వం నుంచి చలనం లేదు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునికీకరించి, క్రషింగ్ సామర్థ్యం పెంచి చెరుకు రైతులను ఆదుకుంటామని ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవడం లేదు. కనీసం రోజుకు సగటున మూడువేల టన్నుల చెరుకు క్రషింగ్ జరిగినా కాటాలు, యార్డుల వద్ద ఎక్కువ రోజులు రైతులు వుండాల్సిన స్థితి ఏర్పడేదికాదు.

ఈ ఆర్థిక సంవత్సరంలో క్రషింగ్‌లో తీవ్రమైన జాప్యం జరిగింది. గతేడాది డిసెంబరులో క్రషింగ్ జరగ్గా ఈ ఏడాది జనవరి మూడోవారంలో క్రషింగ్ ప్రారంభించారు. క్రషింగ్ ఆలస్యంగా ప్రారంభించినా అందుకు తగినట్లు యాజమాన్యం సన్నద్ధంగా లేదు. యంత్రాల పనితీరు, అవి నిరంతరాయంగా పనిచేసే ఇంధనం సిద్ధం చేసుకోకుండానే క్రషింగ్‌కు చేపట్టడంతో మరమ్మతులకు గురవడం, ఇంధనలోపం తలెత్తడంతో క్రషింగ్ తరచూ నిలిపివేయాల్సి మిగతా 2లో..

కల్యాణ్ బాబూ.. మా ఊరికి రోడ్డు వేయవూ..

▶ వార్త మెయిన్‌లో..

ప్రైవేటీకరణపై ఉక్కు పోరాటం ఆగదు

▶ వార్త మెయిన్‌లో..

జీడి పిక్కలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

▶ వార్త 8లో..

రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలను పరిశీలిస్తున్న డిఆర్‌ఎం లలిత్ బోహ్రా

రైల్వేస్టేషన్‌లో డిఆర్‌ఎం తనిఖీలు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : విశాఖపట్నం రైల్వేస్టేషన్‌ను వాల్తేరు డిఆర్‌ఎం లలిత్ బోహ్రా సోమవారం ఉదయం సమగ్రంగా తనిఖీ చేశారు. జ్ఞానాపురం వైపు స్టేషన్‌లోని కంప్యూటరైజ్డ్ రిజర్వేషన్ కార్యాలయం, ప్లాట్ ఫారాలు, క్యాటరింగ్ స్టాల్స్, పార్శిల్ కార్యాలయాలను పరిశీలించారు. స్టేషన్‌లో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. నూతన కోచింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించి, పురోగతిని అడిగి తెలుసుకున్నారు. తగు సూచనలు చేశారు.

ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు ప్రశాంతం

విశాఖలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జెసి మయూర్ అశోక్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ/అనకాపల్లి

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు సోమవారం ఉదయం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. విశాఖలో ఈ పరీక్షకు మొత్తం 38,879 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 38,478 (98.96 శాతం) హాజరయ్యారు. 401 మంది గైర్హాజరయ్యారు. జనరల్ విభాగంలో 37,402 మందికిగాను 37,043 (99.04 శాతం) మంది, ఒకేషనల్ విభాగంలో 1,477 మందికిగాను 1,435 (97.15 శాతం) మంది హాజరయ్యారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు 87 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. విశాఖలో పరీక్షలు జరుగుతున్న విశాఖ ఉమెన్స్ జూనియర్ కాలేజ్, ఎసెంట్ జూనియర్ కాలేజీలలో కేంద్రాలను జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.

అనకాపల్లి జిల్లాలో 34 కేంద్రాల్లో పరీక్షలు జరిగినట్టు ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ అధికారి సుజాత తెలిపారు. మొత్తం 12 వేలా 318 మందికిగాను 12 వేలా 38 మంది హాజరైనట్టు వెల్లడించారు.

దేవరాపల్లి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పరీక్షలకు 209 మంది విద్యార్థులకుగాను 206 మంది హాజరయ్యారు. 8 గదుల్లో ఈ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్‌ఒ హరేంధిర ప్రసాద్

విజేత శ్రీనివాసులు నాయుడు

చెల్లనవి 656 ఓట్లు ఉన్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఇవి ఎక్కువే. బ్యాలెట్ పేపర్‌లోని తమకు ఇష్టమైన వారి ఎదురుగా ఒకటి అంకె వేసి ఓటు వేయాల్సి ఉండగా చెల్లని ఓట్లు వేసిన వారిలో ఎక్కువ మంది టిక్ మార్క్ చేసినట్లు తెలుస్తోంది. ఉపాధ్యాయులు సరిగా ఓటు వేయలేని స్థితిలో ఉన్నారా ? అన్న కామెంట్లు కూడా వినిపించాయి.

తాజా ఫలితాలు ఏం చెబుతున్నాయి ?

కొద్ది నెలలకే కూటమిపై గురువుల్లో వెగటు పుట్టిందా ? అంటే అవుననే రీతిలో ఫలితాలు ఉన్నాయి. పాకలపాటి రఘువర్మ గెలుపుకోసం ఉత్తరాంధ్ర అంతటా అధికార కూటమిలోని టిడిపి, జనసేన ప్రజాప్రతినిధులు, నాయకులు మద్దతు ప్రచారాలు చేశారు. ఇలా ఉపాధ్యాయ ఎన్నికను రాజకీయం చేయడం టీచర్లలో వ్యతిరేకతను పెంచినట్లు ఫలితాలను బట్టి స్పష్టమవుతోంది. తరతమ స్థాయిల్లో ప్రలోభాలు, బెదిరింపులూ సాగాయి. తుదకు రఘువర్మను గురువులు ఓడించారు. విజేతగా నిలిచిన గాదె శ్రీనివాసులు నాయుడు కూడా ప్రలోభాలు పెట్టినట్లు వార్తలు వచ్చాయి. ఏదేమైనప్పటికీ ఆయన విజేతగా నిలిచారు. పిడిఎఫ్ అభ్యర్థి మాత్రమే ఈ ఎన్నికల్లో నిజాయితీగా మాట్లాడి, విలువలకు ప్రాధాన్యతనిచ్చి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా సమరంలో నిలిచి చెప్పుకోదగ్గ ఓట్లు సాధించారన్న చర్చ కూడా ఉపాధ్యాయుల్లో నడుస్తోంది.

గాదె గెలుపుతో సంబరాలు

భీమునిపట్నం : గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించడంతో పిఆర్‌టియు అర్బన్, రూరల్ ప్రధాన కార్యదర్శులు రెడ్డిపల్లి అప్పలరాజు, ఎం.రమాదేవి, సీనియర్ నాయకులు పొట్నూరు మురళీమోహనరావు, ఆర్.అప్పారావు, కె.సన్యాసినాయుడు తదితరులు హర్షం వెలిబుచ్చారు.

నక్కపల్లి : స్థానిక బస్‌స్టాండ్ ఆవరణలో పిఆర్‌టియు ఆధ్వర్యాన సంబరాలు చేసుకున్నారు. సంఘం నాయకులు టివి.రమణ, పి.శివాజీ, ఎన్.చలపతిరావు, డివి.సన్యాసిరావు, చోడిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎవరేమన్నారు ?

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి : శ్రీనివాసులు నాయుడు

'నన్ను నమ్మి గెలిపించిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా. వారి సమస్యలను మండలిలో లేవనెత్తి పరిష్కరించేందుకు కృషి చేస్తా' అని విజేతగా నిలిచిన పిఆర్‌టియు అభ్యర్థి గాదె శ్రీనివాసుల నాయుడు అన్నారు.

తీర్పును స్వాగతిస్తున్నాను: రఘువర్మ

టీచర్ల తీర్పును స్వాగతిస్తున్నానని ఎపిటిఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ అన్నారు. ఫలితాల అనంతరం ఆయన స్పందించారు.

ఓడినా, గెలిచినా ఉపాధ్యాయుల మధ్యనే : కోరెడ్ల విజయగౌరి

గెలుపోటములు అనేవి సహజమని, గెలిచినా ఓడినా ఉపాధ్యాయుల మధ్యనే ఉండి పనిచేస్తానని పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి ఈ ఫలితాలపై స్పందించారు.

గోవాడ సుగర్స్‌కు సహకారలేమి

వస్తోంది. క్రషింగ్ సరిగా జరగక ఇబ్బందులుపడి చెరుకు రైతులు రోడ్డెక్కినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. ఇబ్బందులను తొలగించే సహకారం అందించడంలేదు. గతేడాది లక్షా 70 వేల టన్నుల చెరుకు క్రషింగ్ జరిగింది. చెరుకు సాగు గిట్టుబాటు కానందున విస్తీర్ణం తగ్గింది. దీంతో ఈ ఏడాది 14,790 మంది రైతుల నుంచి లక్షా 20 వేల టన్నుల చెరుకు క్రషింగ్‌కు వస్తుందని యాజమాన్యం అంచనావేసింది. క్రషింగ్‌లో వస్తున్న సమస్యలతో ఇంతవరకు 60 వేల టన్నుల క్రషింగ్ జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. క్రషింగ్ లోపాలతో రికవరీ శాతం తగ్గుతోంది. దీనివల్ల గరిష్ట ధర రైతుకు దక్కని పరిస్థితి నెలకొంది.

అత్యధికంగా గోవాడ చెరుకు ఫ్యాక్టరీ పరిధిలో చోడవరం, మాడుగుల నియోజకవర్గాలకు చెందిన చెరుకు రైతులున్నారు. క్రషింగ్, బకాయిల సమస్యతో బాధపడుతున్న రైతును ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేలు కెఎస్ఎన్ఎస్.రాజు, బండారు సత్యనారాయణమూర్తి, బిజెపి ఎంపీ సిఎం రమేష్ ఆదుకొనే ప్రయత్నం చేయడంలేదు. గతేడాది బకాయి ఏడు కోట్ల రూపాయలు, ఈ ఏడాది చెరుకు సరఫరా చేసిన రైతులకు రూ.18 కోట్లు బకాయి చెల్లించాల్సివుంది. సుగర్ అమ్మకాలకు ఆర్డర్లులేక చెరుకు రైతులకు బకాయిలు చెల్లించలేకపోతున్నట్లు అధికారులు చెబుతున్నారు. చెరుకు రైతుల వాస్తవ సమస్యను గుర్తించి పరిష్కరించాల్సిన ప్రభుత్వం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో రైతులు అనివార్యంగా రోడ్డెక్కాల్సిన పరిస్థితులు తలెత్తాయి.

అసంఘటితరంగ కార్మికుల సమస్యలపై

నేటి నుంచి ధర్నాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అసంఘటిత కార్మికుల సమస్యలపై ఈనెల 4 నుంచి 8 వరకు రంగాలవారీగా ప్రతిరోజూ ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నాలు చేయనున్నట్లు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె అచ్యుతరావు తెలిపారు. సోమవారం అల్లిపురం నీలం రాజశేఖర్ రెడ్డి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, సమావేశంలో ఆయన మాట్లాడుతూ,.4న ఎపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్, 5న ఆటో రిక్షా కార్మిక సంఘం, ఆటో ఫెడరేషన్, 6న జిల్లా ముఠా, సివిల్ సప్లయ్ కార్మిక సంఘాలు, 7న జిల్లా కాంట్రాక్ట్ లేబర్ యూనియన్, వాల్తేరు డివిజన్ కాంట్రాక్ట్ వర్కర్స్, హిందూజా పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్, శ్రావణి షిప్పింగ్ కళాసీల సంఘం, 8న వీధి విక్రయదారులు, చిరు వ్యాపారాల సంఘం ఆధ్వర్యంలో ధర్నాలు జరుగుతాయని, వీటికి కొనసాగింపుగా 11న మహాధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు.

కనీస వేతనాలు రూ.35 వేలు, పిఎఫ్ ఇఎస్ఐ, గ్రాట్యుటీ, సెలవులు అమలు, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ విధానం రద్దు, జిఒ 21,31 రద్దు, కార్మిక సంక్షేమబోర్డు ఏర్పాటు, ఫార్మా కంపెనీల్లో ప్రమాదాల నివారణ, ప్రమాదాల్లో చనిపోయిన ఫార్మా కార్మికులకు కోటి పరిహారం, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు తదితర సమస్యలపై ఆందోళన చేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులుఎం.మన్మధరావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బి.వెంకటరావు, ఉపాధ్యక్షులు ఎస్‌కె రహమాన్, కార్యదర్శి పడాల గోవిందు, సిహెచ్ కాసుబాబు, ఎస్ నాగభూషణం పాల్గొన్నారు.

ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

జరిగాయి. పరీక్ష అనంతరం ఎండ తీవ్రత తట్టుకోలేక బైపిసి విద్యార్థిని ఏనుగుల కుసుమ ముఖం తిరిగి పడిపోవడంతో విద్యార్థులు వెంటనే ఆమెకు సపర్యలు చేశారు.

సబ్బవరం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డాక్టర్ అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ పి.సుభాషిణి మాట్లాడుతూ తమ కాలేజీ పరీక్షా కేంద్రంలో 308 మంది విద్యార్థులకుగాను 298 మంది హాజరైనట్లు తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాలలో 236 మంది విద్యార్థులకుగాను 234 మంది హాజరైనట్లు వెల్లడించారు.

IN THE HONOURABLE COURT OF II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.No.1074/2020

Between:
Alluri Bharathi . . . Plaintiff
And:
Kothapalli Gangaraju
Kothapalli Venkatapathi Raju
Kothapalli Priyanka . . . Defendants
To:
D-1: Kothapalli Ganga raju
S/o. Late Seetharama raju,
Hindu, aged about 60 years
Residing at D.No. 6-19-152,
East Point Colony, ChinnaWaltair,
Visakhapatnam-530017.
D-2: Kothapalli Venkatapathi Raju
S/o. Ganga Raju, Hindu,
aged about 35 years
Residing at D.No. 6-19-152,
East Point Colony, ChinnaWaltair,
Visakhapatnam-530017.
D-3: Kothapalli Priyanka
D/o. Ganga Raju, Hindu,
aged about 36 years
Residing at D.No. 6-19-152,
East Point Colony, ChinnaWaltair,
Visakhapatnam-530017.

Please take the Notice that the above named petitioner/plaintiff has Instituted as per the order IA 25, Dated 30-1-2025 against you in the above suit and the same stands posted to **20-03-2025** for Your appearance, on that day at **10.30 A.M.** You should appear before the afore said Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in Your absence, ex-parte.

ALLURI BHARATHI
Petitioner / Plaintiff
D.No. 9-3-22/1, Pithapuram Colony,
Visakhapatnam-530003.
Cell: 9603591809, 90306 51335

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE, AT GAJUWAKA
O.S.No. 209 OF 2020

Between:
Canara Bank, Kurmannapalem Branch ...Plaintiff
And:
1. Sri. Pati Rambabu (died)
2. Smt. P Sudha Rani,
W/o. Late Sri. P Rambabu,
3. Sri P. Venkatesh,
S/o. Late Sri. P Rambabu,
4. Kum. P. Pravallika Lakshmi,
D/o. Late Sri. P Rambabu ... Defendants
To:
1) Sri. Pati Rambabu (died), S/o P.P.Setty, D.No.30-95-85, Appikonda Colony, Vadlapudi, Visakhapatnam-530046.
2) Smt. P Sudha Rani, W/o. Late Sri. P Rambabu, D.no.30-95-85, Appikonda Colony, Vadlapudi, Visakhapatnam-530046
3) Sri P. Venkatesh, S/o. Late Sri. P Rambabu, D.no.30-95-85, Appikonda Colony, Vadlapudi, Visakhapatnam-530046
4) Kum. P. Pravallika Lakshmi, D/o. Late Sri. P Rambabu, D.No.30-95-85, Appikonda Colony, Vadlapudi, Visakhapatnam-530046

NOTICE
Take notice that, the above named Plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of the Civil Procedure Code for Suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **25-03-2025 at 10.30 A M.** Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

G V S PURUSHOTHAMARAO
ADVOCATE, FLAT NO. 203,
GANNI RESIDENCY ABIDNAGAR,
VISAKHAPATNAM-16

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు
OS No : 318/2015

Between
పాలపర్తి సీతారెడ్డి ......వాది
వర్సెస్
పాలపర్తి లక్ష్మమ్మ & అదర్స్ ... ప్రతివాదులు
To
D8) K. ధనలక్ష్మి
W/o అజయ్ కుమార్
D/o **P.** కోటిరెడ్డి, వయస్సు 43 సం,
సెక్టార్ 9,242F, ఉక్కు నగరం, విశాఖ పట్నం,

పై దావాలో 8వ ప్రతివాది అయిన **K.**ధనలక్ష్మికి ఎన్నిసార్లు కోర్టు నుండి నోటీసులు పంపినప్పటికీ నోటీసు చేరని కారణంగా కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ద్వారా పై దావాలో పై తేదీన8 వ ప్రతివాది హాజరు అగుటకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డర్ వేసి ఉన్నారు కావున 8వ ప్రతివాది **K.**ధనలక్ష్మి OS No:318/2015 నందు తేది 10-03-2025న హాజరు కావలసి ఉన్నది సదరు **K.** ధనలక్ష్మి/D8 ఆరోజున ఉదయం గం 10.30 నిమిషాలకు పై కోర్టు నందు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెను లేని యెడల మీ పరోక్షంలో కేసును తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు
తేది : 03-03-2025

ఇట్లు
R.కేశవరావు
అడ్వకేట్,ఒంగోలు
ప్రకాశం జిల్లా.

IN THE HON'BLE COURT OF II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
A.S.127/2023

Between:
Sheik Mahaboob Subhani & 2 others ...Appellants
And:
Y. Eswara Naidu & others ...Respondents

NOTICE
To,
R-2: Smt. V.V. Ratnakumari,
W/o. Rama Raju,Hindu,
aged 45 years,
R/at D.No.1-2-18/1,
Vivekananda Colony,
AkkireddyPalem, BHPV Post,
Visakhapatnam.

Please take notice that the above named Appellants filed the above appeal against the decree and Judgment passed in O.S.04/2013 dated 21-03-2023 by the I Addl. Senior Civil Judge, Visakhapatnam and the above matter stands posted to **21-03-2025** for your appearance. You have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.
(By the Order of the Hon'ble Court)

V.S. PAVAN
Advocate for Appellants,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
E.P. 225/2021 in O.S. 535/2017

Between:
Atchuta Subash Kumar ...D.Hr/Plaintiff
And:
Katili Kanaka Durga ...J.Dr/Defendant

NOTICE
To, **J.Dr/Defendant :**
Katili Kanaka Durga,
W/o. late Krishna,
aged 42 years, Employee in Greater Visakhapatnam Municipal Corporation,
Working as M.T.S. (Aaya),
B.No.8344, Mandavari Street,
Ward No. 15, Dondaparthi,
Visakhapatnam

Please take sale notice that the above named D.Hr/plaintiff has filed the above E.P.225/2021 against you for attachment of your salary under Order 21 rule 48 of C.P.C and the same stands posted to **20-03-2025** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions failing which the matter will be heard and determined in your absence exparte as per law.
(By Order of the Hon'ble Court)

B.K.NAIDU, Advocate
Seethammapeta,
Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE, AT GAJUWAKA
O. S. 46/2022

Between:
Canara Bank, Duvvada Branch,
Visakhapatnam . . . Plaintiff
And:
M/s. Kamakshaiah Mandapati and another . . . Defendants
To,
Defendant -1: M/s. Kamakshaiah Mandapati Prop. Sri. Mandapati Kamakshaiah, MIG-54, D.No.31-59-54/2, VUDA Colony, East block 3rd Class Road, Kurmannapalem, Visakhapatnam-530046
Defendant - 2: Sri. Mandapati Kamakshaiah, MIG-54, D.No.31-59-54/2, VUDA Colony, East block 3rd Class Road, Kurmannapalem, Visakhapatnam-530046

NOTICE
Take notice that, the above named Plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of the Civil Procedure Code for Suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the suit on the day **25-03-2025 at 10.30 A M.** Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

G.V.S. PURUSHOTHAMARAO
ADVOCATE, FLAT NO. 203,
GANNI RESIDENCY ABIDNAGAR,
VISAKHAPATNAM-16

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE, AT GAJUWAKA
O. S 25/2022

Between:
Canara Bank, Duvvada . . . Plaintiff
And:
M/s. Durga Plastics & 2 others . . . Defendants
To,
Defendant-1: M/s. Durga Plastics, Prop. Smt. Mutyala Saroja Plot No.1, Nanginarapadu Ajangiri, Duvvada, Visakhapatnam-530049
Defendant-2: Smt. Mutyala Saroja W/o. M V V Vigneswara Rao, D.No.2-110, Vedulla Narava, Sabbavaram Mandal, Visakhapatnam-530046
Defendant-3: MVV Vigneswara Rao, S/o. M Dhanaraju, D.No.2-110, Vedulla Narava, Sabbavaram Mandal, Visakhapatnam-530046

NOTICE
Take notice that, the above named Plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of the Civil Procedure Code for Suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **25-03-2025 at 10.30 A M.** Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

G.V.S. PURUSHOTHAMARAO
ADVOCATE, FLAT NO. 203,
GANNI RESIDENCY ABIDNAGAR,
VISAKHAPATNAM-16

వాట్సాప్‌లో టెన్త్ హాల్ టికెట్లు

ప్రజాశక్తి - ఆరిలోవ : మార్చిలో జరగబోవు పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాల్ టికెట్లు సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి అందుబాటులోకి వచ్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ తెలిపారు. మొట్టమొదటి సారిగా విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను వాట్సాప్ మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. 9552300009 నెంబర్‌కు మెసేజ్ చేసి హాయ్ అని సందేశం పంపాలని, తరువాత విద్యా సేవల్లో ఎస్ఎస్‌సి హాల్ టికెట్స్‌ను ఎంచుకొని అప్లికేషన్ నెంబరు చైల్డ్ ఐడి, పుట్టిన తేది, స్ట్రీమ్ నమోదుచేసి కన్ఫర్మ్ చేస్తే హాల్ టికెట్ డౌన్‌లోడ్ అవుతుందని తెలిపారు.

కష్టపడి చదివితే విజయం

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని అనంతవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్ ఆధ్వర్యాన సోమవారం నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదువుకున్నప్పుడే మంచి ప్రయోజకులుగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మందు బాబులకు జరిమానా

ప్రజాశక్తి- ఆనందపురం : మందు బాబులకు జరిమానా విధిస్తూ భీమిలి 15వ అదనపు మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ డి.సౌజన్య తీర్పునిచ్చారు. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 35 మందిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి డి.సౌజన్య తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పాపారావు మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

పైడితల్లి అమ్మవారి గుడికి రోడ్డు

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని గంధవరం గ్రామానికి చెందిన గ్రామ దేవత పైడితల్లి అమ్మవారి గుడికి ప్రభుత్వం రోడ్డు మంజూరు చేసింది. రోడ్డు వేయడానికి గ్రామానికి చెందిన ఎర్ర సన్యాసిరావుకు అనుమతులు గ్రామ పంచాయతీ నుంచి లభించాయి. ఈ అనుమతులను పరిశీలించి మండల ఏఈ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ కె.ఆనందరావు, విశాఖ జిల్లా గనుల శాఖకు సిఫార్సు చేశారు. అదే గ్రామానికి సమీపంలో ఉన్న రోడ్డు అభివృద్ధికి గ్రావెల్ వగైరా తోలుకోవడానికి అనుమతులు ఇచ్చారు. గంధవరం గ్రామం నుండి 600 మీటర్ల దూరంలో ఉన్న ఆలయానికి పనులు ప్రారంభించి చురుగ్గా చేస్తున్నారు.



పరీక్ష సన్నాహాల్లో కంటి సంరక్షణ అవసరం

డాక్టర్ హిమబిందు అల్లూరి

ప్రజాశక్తి - ఆరిలోవ : పరీక్షల సమయంలో కంటి సంరక్షణ ఆవశ్యకత ఎంతో ఉందని ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ హిమబిందు అల్లూరి అన్నారు. విద్యాసంవత్సరం ముగుస్తున్న సమయంలో లక్షలాది మంది విద్యార్థులు తమ సంవత్సరాంత పరీక్షలు రాయడానికి సిద్ధపడుతుంటారని, ఎక్కువ గంటలు చదువుతూ ఉండడం, ఆందోళన, ఒత్తిడిలతో కూడుకున్న సమయం కావడంతో కంటి అలసట బారిన పడుతుంటారని తెలిపారు. ఇటువంటి సమయంలో పొడి కళ్ళు, తలనొప్పి, చెదిరిన చూపు, మైగ్రేన్ వంటి లక్షణాలు సర్వసాధారణంగా కనిపిస్తాయని చెప్పారు. దీంతో చదువుకోవడానికి ఇబ్బంది పడే అవకాశముందని తెలిపారు. పరీక్షకు సిద్ధమయ్యే ముందు విద్యార్థులు సమగ్రమైన కంటి వైద్యునిచే కంటి పరీక్ష చేయించుకోవడం మంచిదన్నారు. కంటి అలసటను నివారించడానికి 20-20-20 నియమం పాటించడం అవసరమని పేర్కొన్నారు. ప్రతి 20 నిమిషాలకు 20 అడుగుల దూరంలో ఉన్న దానిని 20 సెకన్ల పాటు చూడటం, తరచూ రెప్పలు ఆర్పడం చేయాలని సూచించారు. విద్యార్థులు చదివే సమయంలో మెడ, వెన్ను సమస్యలను నివారించడానికి వారి వెన్నెముకను నిలువుగా ఉంచి నిటారుగా కూర్చోవాలన్నారు. డిజిటల్ సాధనాన్ని పరిమితంగా ఉపయోగించడం మంచిదన్నారు. ఎయిర్ కండిషనర్, కూలర్, ఫ్యాన్ల ముందు నేరుగా కూర్చోవడం వల్ల కళ్ళు పొడిబారతాయని తెలిపారు. విద్యార్థులు కంటి ఒత్తిడి, అసౌకర్యాన్ని తగ్గించడానికి బాగా వెలుతురు, గాలి ప్రసరణ ఉన్న గదులలో కూర్చోవడం మంచిదని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి రోజూ కనీసం ఒక గంట శారీరక శ్రమలో పాల్గొనడం అవసరమన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులు తగినంత నీరు త్రాగడం శ్రేయస్కరమని పేర్కొన్నారు.

బ్లూ ఫ్లాగ్ గుర్తింపులో అప్రమత్తంగా ఉండాలి

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : గంటా

ప్రజాశక్తి -మధురవాడ : రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణలోచోటు చేసుకున్న పొరపాట్లు భవిష్యత్తులో పునరావృతం కాకూడదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం అసెంబ్లీ జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ దేశంలోని 10 బ్లూ ఫ్లాగ్ బీచ్‌లలో ఒకటైన రుషికొండ బీచ్‌ను సెలవు రోజుల్లో 70 వేల నుంచి లక్ష మంది టూరిస్టులు సందర్శిస్తారని తెలిపారు. బీచ్‌లో సీసీ కెమెరాలు, పారిశుధ్యం, సెక్యూరిటీ, పార్కింగ్ వంటి ప్రమాణాలు సరిగా లేనందున బ్లూ ఫ్లాగ్ గుర్తింపు తాత్కాలికంగా రద్దయ్యిందన్న వార్త ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. గుర్తింపు రద్దవడం వల్ల రుషికొండ బీచ్‌కు టూరిస్టుల సందర్శనపై ప్రభావం పడుతుందన్నారు. టూరిజం శాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టినప్పటికీ, ఇలా ఎందుకు జరిగింది, బాధ్యులు ఎవరు అనేది గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

'ఎమ్‌డి నజీర్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి'

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ నగరానికి చెందిన ఎమ్‌డి నజీర్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఆరిలోవ ముస్తాఫా మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ యాసిన్ బాబా డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 6 లక్షల మంది ముస్లిములు ఉన్నారని, వారందరికీ న్యాయం చేసేందుకు ఎమ్మెల్సీగా ఎమ్‌డి నజీర్‌కు అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు మారినా ముస్లిములకు సరైన ప్రాతినిధ్యం కల్పించడం లేదని, ఈ సారైనా కూటమి ప్రభుత్వం విశాఖకు చెందిన నజీర్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు.

ప్రశాంతంగా ఓపెన్ ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి -భీమునిపట్నం : సార్వత్రిక విద్యా పీఠం ఆధ్వర్యాన సోమవారం ప్రారంభమైన ఓపెన్ ఇంటర్ ఫైనల్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షా కేంద్రాలైన స్థానిక జివిఎంసి హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తొలి రోజు ఇంగ్లీష్ పరీక్షకు 322 మంది విద్యార్థులకుగాను 286 మంది పరీక్షలు రాసినట్లు ఎంఇఒ-1 ఎం.శివరాణి తెలిపారు.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని టి.నగరపాలెంలో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న పలు ఆక్రమణలను సోమవారం ఆర్ అండ్ బి అధికారులు తొలగించినట్లు పంచాయతీ సర్పంచ్ పొట్నూరు ఛాయా గౌతమి తెలిపారు. తద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తప్పినట్లు పేర్కొన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలు కూడా తొలగించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పల్లా నీలిమ, స్థానికులు చంద్రశేఖర్, సన్యాసిరావు, పూసర్ల రామారావు, పల్లా పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -గోపాలపట్నం : మద్యం మత్తులో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధి లక్ష్మీనగర్ ఈ బ్లాక్ నాలుగు కుళాయిలు వద్ద సోమవారం చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి స్థానికులు, గోపాలపట్నం పోలీసుల కథనం ప్రకారం... గోక శివకృష్ణ (34) లక్ష్మీనగర్ ఈ బ్లాక్ నాలుగు కుళాయిల వద్ద తల్లిదండ్రులు, తమ్ముడుతో కలిసి అద్దెకు నివాసముంటున్నాడు. తండ్రి తమ్ముడితో కలిసి ఆటోలో ఉల్లిపాయల వ్యాపారం చేసుకుంటున్నాడు. మద్యానికి బానిసయ్యాడు. వ్యాపారంలో వచ్చిన డబ్బులు కూడా మద్యానికే ఖర్చు చేసేవాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. మధ్యాహ్నం తిరిగి ఆమె తల్లి దమయంతిని మందు తాగడానికి డబ్బులు కావాలని అడగడంతో ఆమె నిరాకరించింది. ఉల్లిపాయల వ్యాపారానికి వెళ్లిన భర్త సోమేష్, చిన్న కుమారుడు సురేష్ ఇంటికి వచ్చేసరికి టీ పెట్టి ఇవ్వాలని పాల ప్యాకెట్ కోసం దమయంతి దుకాణానికి వెళ్లింది. తిరిగి వచ్చేసరికి శివకృష్ణ ఫ్యానుకు చీర కట్టుకుని ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. కుమారుడు ఉరేసుకోవడాన్ని చూసిన బోరున విలపిస్తూ భర్తకు, చిన్న కుమారునికి ఫోన్లో సమాచారం అందించింది. గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదుచేశారు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. మద్యం మత్తులోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి వివాహమైన నాలుగు సంవత్సరాలకే కుటుంబ కలహాలతో భార్య దూరంగా ఉంటుంది. మృతునికి ఎనిమిదో తరగతి చదువుతున్న కుమార్తె ఉంది. మృతుని తల్లి దమయంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ గొలగాని అప్పారావు నేతృత్వంలో కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించి దర్యాప్తు చేపట్టారు.

48 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి- రావికమతం : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు రావికమతం ఎస్సై రఘువర్మ తెలిపారు. మండలంలో మేడివాడ జంక్షన్ వద్ద ఆదర్శ అనే వ్యక్తి మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసి ఆయన వద్ద ఉన్న 48 బాటిల్స్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL CIVIL JUDGE, JUNIOR DIVISION AT VISAKHAPATNAM
O.S.No. 731/2024

Between :
State Bank of India, represented by It's Chief Manager, Muralinagar Branch, Visakhapatnam ... Plaintiff
And
Chinthala Gowri Sankar ... Defendant
To
Sri. Chinthala Gowri Sankar, S/o. Ch. Appala Naidu, Aged 34 years, CISF New Complex, Kailasapuram, Visakhapatnam-530024.

Please take notice that the above named plaintiff filed the above suit against you for recovery of Xpress Credit Loan amount. And the same is posted to **21-03-2025** for your appearance, on that day your are personally or through Advocate attend before the Honourable court at 10.30 AM. Failing which the matter will be heard and determined ex-parte in your absence in accordance with law.

K. KRISHNA MURTY
B,Com., B.L.,
SBI PENAL ADVOCATE
D.No.11-4-10, Besides Sai Priya Function Hall, Kanithi Road, Gajuwaka, VSP-26.
Cell : 98483 99944, 90102 58885

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE SENIOR DIVISION AT GAJUWAKA
E.P.No.24/2024
IN O.S. No.14/2023
(On the file of the Honourable Senior Civil Judge, at Sompeta)

Between :
Muddineni Praveen Kumar ... Petitioner/D.Hr.
And
Paila Pratap ... Respondent/J.Dr.
To
Paila Pratap, S/o. Lachayya, Aged about 33 years, Business, resident of D.No. 23-9-9, Simhagiri Colony, Gajuwaka Post, Visakhapatnam-530026

Please take notice that the above named D.Hr. filed the above E.P. against you for attach the suit schedule mentioned property and order for sale of the attached property under order 21 rule 54,64,66 of Civil Procedure Code. And the same is posted to **17-3-2025** for your appearance, on that day your are personally or through Advocates attend before the Honourable court at 10.30 AM. Failing which the matter will be heard and determined ex-parte in your absence in accordance with law.

K. KRISHNA MURTY
B,Com., B.L.,
SBI PENAL ADVOCATE
D.No.11-4-10, Besides Sai Priya Function Hall, Kanithi Road, Gajuwaka, VSP-26.
Cell : 98483 99944, 90102 58885

మహారాజశ్రీ చోడవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 247 / 2021

వాదీ:
పెలారి విజయలక్ష్మి ... వాది
అండ్:
గొలుకొండ సీతారత్నం వగైరాలు ... ప్రతివాదులు

సమను

టు:
5వ ప్రతివాది:
కొనిగెల్ల వెంకట సన్యాసయ్యగుప్తా, తండ్రి సోమేశ్వరరావు, హిందూ, వయస్సు 44 సం॥లు, డో.నెం. 27-4-75/5, ఫ్లాట్‌నెం.6 అస్మితా రెసిడెన్సీ, కన్నవానిపాలెం, గాజువాక, విశాఖపట్నం.

పై నెంబరు దావాలో శ్రీకోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకొనందున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తే: 12-3-2025ది** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 గం॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరుగారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షమందు శ్రీకోర్టు వారు నిర్ణయం తీసుకుందురు.

కె.కుసుమ
అడ్వకేట్, అనకాపల్లి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) విశాఖపట్నం వారి కోర్టులో
E.P 168/2024 in O.S 1194/2008

వాది: వాడుమొదల శ్రీనివాస్ @ శ్రీనివాసరావు. ...డిక్రీ హోల్డర్ / పిటిషనర్
ప్రతివాది: బి.సూరిబాబు అండ్ అదర్స్ ... జెడిఆర్స్ / రెస్పాండెంట్
జెడిఆర్-8: సామంతపూడి శ్రీనివాసరావు @ విక్కీ తండ్రి పి.ప్రసాద్ డో.నెం.18-54-10/6 తాడి వీధి మహారాణిపేట విశాఖపట్నం-2

నోటీస్

పై నెంబర్ అమలు పిటిషన్ డిక్రీ హోల్డర్ తనకు రావాల్సిన వంటివి డిక్రీ మొత్తము ఖర్చులు మరియు తదుపరి వడ్డీ రాబట్టల్సిన నిమిత్తము ఈపి షెడ్యూల్ దకాల ఆస్తి అమ్మకం చేసి తన బాకీను రాబట్టమని పై కోర్టు వారు నందు అమలు పిటిషన్ను దాఖలు చేసి ఉన్నారు సదరు అమలు పిటిషన్ జె డి ఆర్ 8 సామంతపూడి శ్రీనివాసరావు అలియాస్ విక్కీ తండ్రి లేటు పి.ప్రసాద్ ఆసామి హాజరు నిమిత్తం **తేదీ12-3-2025** వాయిదా అయి ఉన్నది. కావున జెడిఆర్8 సామంతపూడి శ్రీనివాసరావు @ విక్కీ పై కోర్టు వారి ఎదుట పై తేదీన **ఉదయం 10:30 నిమిషాలకు** స్వయంగా గాని ఆర్డర్ లో ఉన్న వకీల్ గారు ద్వారా గాని హాజరయ్యి తనకు ఏమైనా ఆక్షేపణ ఉన్న యెడల కోర్టు వారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవలసింది. అట్ల కాని ఎడల సదరు అమలు పిటిషన్ను వారి పరోక్షంగా తీర్మానించు కున్నది ఇందు మూలంగా తెలియజేయడమైనది.

MKS అసోసియేట్స్
M.S. వెంకటేష్, M.K. శ్రీనివాస
M.కౌశిక్, న్యాయవాదులు
సుభద్ర కాంప్లెక్స్, విశాఖపట్నం
విశాఖపట్నం
తేదీ 03-03-2025

చురుగ్గా అండర్ గ్రౌండ్ విద్యుత్ పనులు

ప్రజాశక్తి -గాజువాక : విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా రెండు నెలలుగా గాజువాక ఆటోనగర్‌లోని అన్ని బ్లాకుల్లోనూ అండర్ గ్రౌండ్ విద్యుత్ పనులు చేస్తున్నారు. మొత్తం 54 కిలోమీటర్ల మేర అండర్ గ్రౌండ్ విద్యుత్ పనులు చేయనున్నారు. ఇప్పటికే ఎఫ్, బి, జి బ్లాక్‌లో పనులు పూర్తయ్యాయి. మిగతా బ్లాక్‌ల్లో కూడా పనులు చేయనున్నారు. అండర్ గ్రౌండ్ విద్యుత్ వైర్ల కోసం ఎపిఇపిడిసిఎల్ రూ.680 కోట్లు కేటాయించింది. ఈ పనులు పూర్తయితే ఎలాంటి తుపాన్లు వచ్చినా కరెంటు నిలిచిపోయే సమస్య ఉత్పన్నం కాదని అధికారులు చెబుతున్నారు. గాజువాక ఆటోనగర్‌లో వచ్చే జనవరి కల్లా అన్ని పనులు పూర్తి చేసి, అండర్‌గ్రౌండ్ ద్వారా కరెంట్ సరఫరా చేయడానికి అధికారులు పనిచేస్తున్నారు. ఇది పూర్తయితే తమకెంతో ఉపయోగకరమని ఆటోనగర్‌లోని పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు. హుదూద్ సమయంలో చాలా నష్టపోయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.

జి బ్లాక్‌లో జరుగుతున్న పనులు

పరిహారం కోసం రైతుల ఆందోళన

నిరసన తెలుపుతున్న రైతులు

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తి సింహాచలం నార్త్ రైల్వే స్టేషన్ల మధ్య ఫ్లైఓవర్ నిర్మాణానికి తమ అనుభవంలో ఉన్న సాగు భూముల్లో సర్వే చేశారంటూ పెందుర్తి మండలం పొర్లుపాలెం, చీమలాపల్లి, చింతల అగ్రహారం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన రైతులు నిరసన చేపట్టారు. సర్వే నెంబర్లు 127, 126, 115, 114, 113, 112, 111, 88, 87, 86, 79లో ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, తమకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా, సమాచారం లేకుండా భూముల్లో ఫ్లైఓవర్ నిర్మాణానికి అధికారులు పూనుకోవడం విచారకరమని వాపోయారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు పెందుర్తి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఆ భూములు సింహాచలం దేవస్థానానికి చెందినవంటున్న అధికారులు, అనుభవం హక్కుగానైనా తమకు పరిహారం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గతంలో అటు సింహాసనం దేవస్థానానికి ఇటు రైతులకు పరిహారం చెల్లించారని గుర్తుచేశారు. దీనిపై మంగళవారం ఉదయం పెందుర్తి రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని రైతులు వెల్లడించారు.

ఆళ్వార్ దాస్‌లో ప్రాంగణ ఎంపికలు

ఎంపికైన విద్యార్థినులతో నిర్వాహకులు

ప్రజాశక్తి- వేపగుంట : గోపాలపట్నం సమీపంలోని ఆళ్వార్ దాస్ క్యాంపస్‌లో యోకోహమా టైర్స్ తయారీ సంస్థ ప్రాంగణ ఎంపికలు సోమవారం నిర్వహించింది. ఆళ్వార్ దాస్ పాలిటెక్నిక్, ఆళ్వార్ దాస్ డిగ్రీ, పీజీ కాలేజీలు, వివిధ కళాశాలల నుంచి 279 మంది హాజరయ్యారు. డిప్లమో, డిగ్రీ విద్యార్థులు 52 మంది ఎంపికైనట్లు యోకోహమా సంస్థ హెచ్ఆర్ గుర్జార్ తెలిపారు. వచ్చే వారం మద్రాస్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యాన క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆళ్వార్ దాస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి రాహుల్ ఆళ్వార్ దాస్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఆళ్వార్ దాస్ గ్రూప్ సెక్రటరీ డాక్టర్ ఎస్‌విహెచ్.రాజేంద్ర, గోపాలపట్నం క్యాంపస్ కో-ఆర్డినేటర్ జివిఎస్.భగవాన్, ప్రిన్సిపల్స్ యు.గోపి, రాజు, ప్లేసెమెంట్ ఆఫీసర్ కె.తులసి, కృష్ణకుమార్, వివిధ విభాగాధిపతులు శుభాకాంక్షలు తెలిపారు.

శివసేన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మహేష్ బాబు

ప్రజాశక్తి -గాజువాక : శివసేన (ఉద్ధవ్ బాల సాహెబ్ థాకరే పార్టీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ (ఉపాధ్యక్షుడు)గా విశాఖపట్నానికి చెందిన సూరే మహేష్ బాబును నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్‌థాకరే ఉత్తర్వులు జారీ చేశారు. తనకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించినందుకు పార్టీ అధినేతలకు మహేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

40వ వార్డులో వీధి దీపాలు

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 40వ వార్డు పరిధి ఎకెసి.కాలనీ, ఎఎస్‌సి.కాలనీ, రాజీవ్ కాలనీ, కాకరలోవ బొబ్బిలివీధి ప్రాంతాలలో జివిఎంసి ఎలక్ట్రికల్ సిబ్బంది సోమవారం వీధి దీపాలను అమర్చారు. ఈ పనులను స్థానిక కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో పలుమార్లు వీధిలైట్లు సమస్యను లేవనెత్తినట్లు తెలిపారు. వార్డు మొత్తం నూతన లైట్లు ఏర్పాటుచేస్తారని చెప్పారు.

పనులను పరిశీలిస్తున్న నాగేశ్వరరావు

ప్రయివేటీకరణ ఆపేవరకూ పోరాటం

ప్రజాశక్తి-సీతమ్మధార : పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ ఆపే వరకు పోరాడతామని యునైటెడ్ పోర్టు అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు వి.ఎస్.పద్మనాభరాజు స్పష్టంచేశారు. పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఆసుపత్రి వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం నాటికి 154వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలనుద్దేశించి పద్మనాభరాజు మాట్లాడుతూ, ఏటా వేల కోట్ల రూపాయలు లాభాలు సంపాదిస్తున్న పోర్టు ఉద్యోగుల ఆరోగ్యాన్ని వ్యాపారం చేయటం సమంజసం కాదన్నారు. ఈ సంవత్సరం సుమారు రూ.800 కోట్లు లాభాలు వచ్చాయన్నారు. దాంట్లో నాలుగో వంతు ఖర్చుపెట్టినా హాస్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, సిబ్బందిని నియమించవచ్చని తెలిపారు. ఈ రకంగా ఆలోచించకుండా ప్రయివేటుకు ధారాదత్తం చేయాలని ఆలోచించడం దుర్మార్గం అన్నారు. పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండు, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ ప్రయివేటీకరణ నిర్ణయం తీసుకోవడం సరికాదని, వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రయివేటీకరణ కొనసాగితే కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.సత్యనారాయణ, రామలింగేశ్వరరావు, గణేష్, రాఘవులు, బి.జగన్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న పోర్టు కార్మికులు

మొబైల్ వాడకం తగ్గించాలి

ప్రజాశక్తి -గాజువాక : మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించాలని షీలా నగర్ కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ ఇఎన్‌టి సర్జన్ డాక్టర్ టి.బలరామకృష్ణ తెలిపారు. ఇటీవల కాలంలో చాలా మందిలో వినికిడి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, ఎక్కువ సౌండ్‌తో టివి చూడటం, పాటలు వినడం తదితర కారణాలతో చెవుల మీద ఒత్తిడి పడుతుందని వివరించారు. ఇయర్‌బడ్‌లను ఎక్కువగా ఉపయోగించడం వల్ల వినికిడి లోపం వచ్చే ప్రమాదం పెరుగుతుందని పేర్కొన్నారు. కర్ణభేరి దెబ్బతినేలా చేసి శాశ్వతంగా చెవులు శబ్దాలను వినే స్థితిని కోల్పోతాయని తెలిపారు. ఇటీవలి కాలంలో వైద్య రంగం పురోగతి సాధించిందని, జన్యు విశ్లేషణ, రక్త పరీక్షలు, బెరా, ఓఏఇ వంటి వినికిడి లోపాలను అంచనా వేసే అధునాతన సాధనాలు ఉన్నాయని పేర్కొన్నారు. వినికిడి నష్టాన్ని పూర్వం (పుట్టుకకు ముందు), ప్రసవానంతర (పుట్టిన తరువాత) గుర్తించడంలో సహాయపడుతున్నాయని తెలిపారు. సిటి, ఎంఆర్ఐ వంటి రేడియోలాజికల్ పరిశోధనలు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మార్గదర్శకత్వంలో స్పీచ్ థెరపీని సరిగ్గా అమలు చేస్తేనే ఏదైనా పరికరం లేదా ఇంప్లాంట్ విజయవంతమవుతుందని తెలిపారు. ఇంప్లాంట్లు ధనికులకు మాత్రమే అందుబాటులో ఉన్నాయనే అపోహ ఉందని, వివిధ ప్రభుత్వ విధానాలు, పథకాలతో ఇంప్లాంట్లు సామాన్యులకు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు.

లైంగిక వేధింపులు నివారించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : పిల్లలపై లైంగిక వేధింపుల నివారణకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవడం అందరి బాధ్యత అన్నారు. సైకాలజిస్ట్ ఉదయకుమార్ మాట్లాడుతూ, పిల్లలు లైంగిక వేదింపులకు గురవుతున్నారని తెలిపారు. పిల్లలకు ఏది మంచో ఏది చెడో ఉపాధ్యాయులు తెలియచేయాలని చెబుతూ పిల్లలను కాపాడుకోవటం ఎలా అనే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, ఎంఇఒలు, ఐసిడిఎస్, ట్రాన్స్‌జెండర్స్, సైకాలజిస్టు, చైల్డ్ ప్రొటెక్షన్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతో బోధన

ప్రజాశక్తి-సీతమ్మధార : విద్యార్థులకు క్రమశిక్షణతో బోధించాలని సీతమ్మధార ఎంఇఒ డి.రామారావు చెప్పారు. జివిఎంసి మధురానగర్ ఎలిమెంటరీ స్కూల్‌ను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ, మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులకు వారి మేధస్సును బట్టి విభజించి బోధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దేవుడుబాబు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికారోగ్యం

ప్రజాశక్తి -గాజువాక : క్రీడల వలన, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కలుగుతాయని ఇంటర్నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ అండిబోయిన లక్ష్మి, ఎఎస్ఐ అనురాధ అన్నారు. ఏపీ పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన రెండు రోజులుగా పెదగంట్యాడలో జరిగిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలకు సోమవారం సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడల్లో రాణిస్తే మంచి ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు. సబ్ జూనియర్ కేటగిరీలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నుంచి పాల్గొన్న గుత్తుల శ్యామ్ తేజ స్ట్రాంగ్ మెన్ టైటిల్‌ను గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. వివిధ కేటగిరీల్లో గెలుపొందిన క్రీడాకారులకు అసోసియేషన్ సభ్యులు నేషనల్ పోటీలకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, భాస్కరరావు, గుత్తుల రాంబాబు, సత్యారావు, అప్పారావు, శ్యామ్, శశి, త్రినాధరావు, రేష్మ, అప్పలరాజు, పుల్లయ్యరాజు, శ్రీనివాస్, వివిధ జిల్లాల కోచ్‌లు, క్రీడాకారులు, మహిళలు పాల్గొన్నారు.

కెజిబివిలో సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కెజిబివి ఆవరణలో సోమవారం సరస్వతీ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించినట్లు ప్రిన్సిపల్ గంగాకుమారి తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంగాకుమారి, ఎస్ఎంసి చైర్మన్ చందవరపు కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న నిర్వాహకులు

కార్మిక చట్టాలు అమలు చేయాలి

ఆర్టీసీ అవుట్ సోర్సింగ్, అద్దె బస్సుల కార్మికుల సమస్యలపై జిల్లా ప్రజా రవాణా అధికారి సమక్షంలో చర్చలు

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎపిఎస్ ఆర్‌టిసి అద్దె బస్సుల కార్మికులు, ఆర్టీసీలోని ఔట్ సోర్సింగ్ కార్మికులకు యజమానులు కార్మిక చట్టాలను అమలు చేయాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా (ఆర్టీసీ) ప్రజా రవాణా అధికారి పద్మావతి సమక్షంలో ఔట్ సోర్సింగ్ కార్మికులు, అద్దె బస్సు కార్మికులు, సిఐటియు కార్మిక సంఘం నాయకుల కార్మికులతో కాంట్రాక్టర్లు సోమవారం చర్చలు జరిపారు. ఈ చర్చల్లో ప్రధానంగా మేనేజ్మెంట్ ఏదైతే టెండర్లో లేబర్ చట్టాలు, లేబర్ వేతనాలు, సెలవులు పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆరు నెలలకి లేబర్ డిపార్ట్మెంట్ వచ్చే నోటిఫికేషన్‌ను నోటీసు బోర్డు ద్వారా కార్మికులందరికీ తెలియపరచాలని కోరారు. ఆఫీసుల్లో, గ్యారేజీలోను, డిపోలోను టాయిలెట్స్ శుభ్రం చేసే వాళ్ళకి సఫాయి కర్మచారి జీతం ఇవ్వాలన్నారు. వారాంతపు సెలవు ముందు ఒక్కరోజు సెలవు పెడితే రెండు ఆబ్సెంట్లు చూపించి రెండు రోజులు జీతం కోస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు. డిపో సూపర్వైజరు, కాంట్రాక్టర్లు బెదిరింపులకు దిగుతున్నారని, మీరు సంఘాలలో చేరితే విధుల నుంచి తొలగిస్తామని బెదిరింపులు చేస్తున్నారని, ఈ వేధింపులు, బెదిరింపులు ఆపాలని కోరారు. ఏదైతే టెండర్లో పెరిగిన లేబర్ చట్టాలు లేబర్ వేతనాలు అమలు చేయాలని కోరారు. తమ పరిధిలో ఉన్న అంశాలు పరిష్కరిస్తామని జిల్లా అధికారి పద్మావతి హామీ ఇచ్చారు. చర్చల వివరాలు రాత పూర్వకంగా ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరిన మేరకు ఇచ్చేందుకు అంగీకరించారు. ఈ చర్చల్లో ఆర్టీసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి తులసీరామ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, నాయకులు నాగేశ్వరరావు, ఎంపీ నాయుడు, అద్దె బస్సు కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి నాయుడు, నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రసాదు, ఆనంద్, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా రవాణా అధికారి పద్మావతితో చర్చలు జరుపుతున్న యూనియన్ నేతలు

పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

టౌన్ పోలీసు స్టేషన్‌లో ఎస్‌పి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రాపర్టీ రూమును తనిఖీ చేసి, గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. గంజాయి సేవించే వారి సమాచారాన్ని సేకరించి, వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసి ట్రాఫిక్ రద్దీని వీక్షించి అధికారులకు సూచనలు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై గట్టిగా చర్యలు తీసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులను కౌన్సిలింగ్ చేయాలని, వారి ప్రస్తుత నడవడికపై నిఘా పెట్టాలని ఆదేశించారు. రాత్రి, పగలు గస్తీలను మరింత పటిష్టంగా నిర్వహించాలన్నారు. పోలీసు సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ టివి.విజయకుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటనారాయణ, ఎస్ఐలు ఈశ్వరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చంద్రబాబు తీరు సరికాదు

ప్రజాశక్తి-అనకాపల్లి : వైసిపి వారికి ఒక్క పని చేసినా ఒప్పుకొనేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల జరిగిన ఒక సమావేశంలో అధికారులకు వార్నింగ్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వైసిపి జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఎన్నికల వరకే పార్టీలని, తరువాత ఎవరు గెలిస్తే వారు ప్రజలందరికీ ముఖ్యమంత్రి అని, కాని చంద్రబాబు మాత్రం ఒక్క టీడీపీ వారికి మాత్రమే ముఖ్యమంత్రి అనే విధంగా మాట్లాడటం విచారకరమన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హత ఉన్న ప్రతివారికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని ప్రభుత్వ అధికారులకు మీటింగ్ పెట్టి మరీ చెప్పారని, అది నాయకుడికి ఉండవలసిన లక్షణాలని పేర్కొన్నారు. గెలిచిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు సంవత్సరానికి ఒకటి అన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఏరు దాటేదాక ఓడ మల్లన్న, ఏరు దాటాకా బోడి మల్లన్న అన్న చందంగా చంద్రబాబు తీరు ఉందని రమేష్ ఎద్దేవా చేశారు.

తానాంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని తానాం గ్రామంలో పరదేశిమాంబ గ్రామ దేవత పండుగ పురస్కరించుకొని సర్పంచ్ కన్నూరు దేవి, వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు మాజీ జెడ్‌పిటిసి పైలా జగన్నాథరావు, కన్నూరు వెంకటరమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ పైలా కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. ఈ పోటీలలో విజేతలకు పైలా జానకిరావు రూ. 18 వేలు, రన్నరప్‌కు సింహాద్రి ట్రాన్స్‌పోర్ట్ ఓనర్స్ అసోసియేషన్ రూ. 12 వేలు, మూడవ బహుమతికి గోరుపూటి గణేష్ రూ. 8 వేలు ఆర్థిక సహాయం సమకూరుస్తుండగా, షీల్డులను పైలా అప్పారావు అందిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ పైలా కృష్ణారావు తెలిపారు.కార్యక్రమంలో వర్రీ వెంకటరమణ, పైల అప్పారావు, రొంగల అప్పారావు, పైల కష్టారావు, పైల జానకిరావు, కన్నూరు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

బొమ్మల తయారీ టెక్నిక్‌ను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

ఏటికొప్పాక కళాకారులకు కలెక్టర్ ప్రశంస

ప్రజాశక్తి-యలమంచిలి

రాష్ట్రానికి వన్నెతెచ్చే విధంగా బొమ్మలు తయారు చేస్తున్న ఏటికొప్పాక కళాకారులను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రశంసించారు. ఈ మేరకు మండలంలోని ఏటికొప్పాక గ్రామాన్ని సోమవారం సందర్శించిన ఆమె బొమ్మల తయారీలో అవలంబిస్తున్న సాంకేతికత గురించి విశ్లేషించారు. అంకుడు కర్రతో చేస్తున్న బొమ్మల తయారీని పరిశీలించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంకుడు లభ్యతపై కార్మికులు వెలిబుచ్చిన అభిప్రాయాలను ఫారెస్టు అధికార్ల నుండి వివరణ కోరారు. అంకుడు కర్ర లభ్యతపై గతంలో పవన్ కళ్యాన్ సూచన మేరకు నర్సరీలు ప్రారంభించడానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆమె డిఆర్‌డిఎ పిడి శచీదేవి, ఎంపిడిఒ, ఎంఆర్‌ఒ ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి

తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీల పారిశుధ్య కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు మాట్లాడుతూ ప్రభుత్వం ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసి చిన్నచిన్న రాజకీయ కాంట్రాక్టర్లకు అప్పగించి కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకుండా వెట్టిచాకిరి చేయిస్తుందని విమర్శించారు. మరో వైపు కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటుందన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈనెల 11న జరిగే మహాధర్నాలో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు వేమగిరి రాజు, కుమార్, టి శ్రీను, ఈ చంద్రరావు, ఎం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ 1968-69 బ్యాచ్ విద్యార్థులు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి గవరపాలెం మున్సిపల్ హైస్కూల్ 1968-69 పదో తరగతి మొదటి బ్యాచ్ విద్యార్థులు 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం జార్జి క్లబ్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఒకరినొకరు పలకరింపులు, యోగక్షేమాలు తెలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకున్నారు. 55 సంవత్సరాల తర్వాత అందరూ కలుసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని ప్రేమ సమాజం అధ్యక్షులు బుద్ద శివాజీ అన్నారు. 70 సంవత్సరాల వారందరూ ఒకచోట కలవడం భాగ్యంగా, సంతోషంగా ఉందని రేలంగి సూర్యప్రకాశరావు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ఎంబిబి స్వామి, పడాల గణపతిరావు, బొల్లాప్రగడ కన్నాజీరావు, బుద్ద వీరు నాయుడు, కేఎం నాయుడుతో కలిపి 35 మంది పాత స్నేహితులు పాల్గొన్నారు. బాల్య మిత్రులందరికీ గ్రూప్ ఫోటో తీసి, ఆత్మీయ కలయికకు గుర్తుగా ప్రతి ఒక్కరికి ఒక గిఫ్ట్‌లు ఇచ్చుకున్నారు.

పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం

అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం ఎంజిహెచ్ స్కూల్ 1956–2023 పూర్వ విద్యార్థుల సంఘం సర్వసభ్య ఆత్మీయ సమావేశం స్థానిక సుంకరమెట్ట వద్దగల సిద్దార్థ లా కాలేజీ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన సభ్యులకు బహుమతులు ప్రదానం చేశారు. ముందుగా సంఘం అధ్యక్షులు బల్లా నాగభూషణం సభ్యులందరికీ స్వాగతం పలికగా, కార్యదర్శి దాడి శివరామకృష్ణ వార్షిక నివేదికను, కోశాధికారి పట్నాల కృష్ణమోహన్ పిక్నిక్ జమా ఖర్చుల నివేదికను సభలో తెలియజేశారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రదాత భీమర శెట్టి బలరాంను, జాతీయ స్థాయి ఖోఖో స్పోర్ట్స్ కోచ్‌గా నియమితులైన కెవిఎస్‌వి.సత్యనారాయణను సంఘం గౌరవాధ్యక్షులు బొడ్డేడ అప్పారావు, ఛైర్మన్ పిళ్లా శివఅప్పారావు, అధ్యక్షులు బల్లా నాగభూషణం దుశ్శాలువాలు కప్పి గిఫ్టులను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పొన్నా వెంకట చల్మాజీ, బుద్ద వీరు నాయుడు, కాండ్రేగుల జగన్నాధరావు, కోర్డ్ నాయుడు, కరణం నాగేశ్వరరావు, సూరే సుబ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్లోకి హాయర్ కినోచి ఏసిలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : గృహోపకరణాల రంగంలో 16ఏళ్లుగా అగ్రగామిగా ఉన్న హాయర్ హోం అప్లయన్సెస్, ప్రత్యేకమైన కలర్ ఫుల్ కినోచీ ఎయిర్ కండిషనర్లను సోమవారం విశాఖపట్నం మార్కెట్లో విడుదల చేసింది. ఈ సందర్భంగా సంస్థ ఇండియా ప్రెసిడెంట్ ఎన్–ఎస్..సతీష్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ మూడు రంగుల్లో కినోచి నూతన ఎయిర్ కండిషనర్లు గతనెల 27న దేశంలో విడుదల చేయగా, సోమవారం నుంచి విశాఖ మార్కెట్‌లో లభ్యమవుతాయన్నారు. ఎఐ శక్తితో కూడిన సూపర్ సోనిక్ కూలింగ్, 60 డిగ్రీల సెంటిగ్రేడ్ తీవ్రమైన ఉష్ణోగ్రతల్లోనూ కేవలం 10 సెకన్లలోనే 20 రెట్లు అధిక చల్లదనాన్ని ఇస్తుందని, ఫాస్ట్ సెల్ఫ్ క్లీన్ టెక్నాలజీ , 99.9శాతం స్టెరిలైజేషన్ చేస్తూ, నిమిషాల వ్యవధిలోనే ఆరోగ్యకరమైన గాలిని అందిస్తుందన్నారు. 5 స్టార్ రేటింగ్‌తో 1.6 టన్నుల హాయర్ కినోచిఎయిర్ కండిషనర్ ప్రారంభ ధర 49,990 గా నిర్ణయించామన్నారు.

భవిత కేంద్రానికి కంచాలు, గ్లాసుల వితరణ

ప్రజాశక్తి- కశింకోట : స్థానిక భవిత కేంద్రంలో విద్యార్థుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని సోమవారం స్థానిక సిఐ అల్లు స్వామినాయుడు తన సొంత నిధులతో 30 కంచాలు, 30 గ్లాసులు, పది చైర్లు వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒలు కెవి.సురేష్, కెఎస్ఎన్ మూర్తి, ఎస్ఐ కె.లక్ష్మణరావు, ఉపాధ్యాయులు ఆచంట రవి, భీశెట్టి ఆనంద్, కొరుపోలు వెంకటేశ్వర్రావు భవిత కేంద్రం ఉపాధ్యాయులు రమణమ్మ ,దీప పాల్గొన్నారు

ఆటో, మోటారు కార్మికుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆటో, మోటార్ వెహికల్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఆర్టీఓ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వాహన మిత్ర పథకం ద్వారా రూ.15 వేలు ఇవ్వాలన్నారు. వాహన మిత్ర కోసం బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. ప్రమాదాల నివారణ పేరుతో తీసుకొచ్చిన నూతన మోటర్ యాక్టు చట్టం 106 (1) (2)ను, అధిక పెనాల్టీలు వేసే జీవో నెంబర్ 21, 31ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారీగా పెంచిన రోడ్డు టాక్స్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, గ్రీన్ టాక్స్, లేబర్ టాక్స్, టోల్గేట్ ఫీజులను 30 శాతానికి తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో వారధి గోవిందు, పెదరెడ్ల నాగేశ్వరరావు, వియ్యపు రాజు, త్రినాధ్, కే ఈశ్వరరావు, మహేష్, రామ్మోహన్, కే శ్రీను, కోరిబిల్లి శంకర్రావు వీరు యాదవ్, నరాలశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయస్వామి తీర్థం

ప్రజాశక్తి-సబ్బవరం.: మండలంలోని గొట్టివాడ గ్రామంలో అభయాంజనేయస్వామి నవమ వార్షికోత్సవం సందర్భంగా ఎంపిటిసి వడిశల రమేష్ సోదరులు వడిశల శ్రీరామ్, లక్ష్మణ ఆధ్వర్యంలో సోమవారం తీర్థం నిర్వహించారు. దామోదర సంజీవయ్య లా వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వడిశల లక్ష్మణ్ సొంత నిధులతో సమకూర్చిన నిత్యవసర సరుకులను 20 మంది నిరుపేదలకు విసి సూర్యప్రకాశరావు పంపిణీ చేశారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు వాలీబాల్ పోటీల్లో విజేతలకు వడిశల లక్ష్మణ నగదు బహుమతులు అందజేశారు. కార్యకమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొండా సత్యారావు, మాజీ సర్పంచ్ వడిసెల రమేష్, నీటి సంఘం అధ్యక్షుడు సాలాపు సూరిబాబు, చంటి, పరమేశ్వరరావుఉత్సవ కమిటీ నిర్వాహకులు, వడిశల బ్రదర్స్ యూత్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితునికి పోలీసుల ప్రథమ చికిత్స

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రునికి నేషనల్ హైవే పెట్రోలింగ్ పోలీసులు ప్రథమ చికిత్స అందజేసి ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదాల సందర్భంలో అత్యవసర ప్రథమ చికిత్స అందించే శిక్షణ ఇటీవల పోలీసులకు ఇవ్వబడింది. ఈ శిక్షణను అనుసరిస్తూ, ఎలమంచిలి హైవే పెట్రోల్ వాహనం ఎన్జీపాలెం నుండి రేగుపాలెం వరకు నేషనల్ హైవేలో పెట్రోలింగ్ చేస్తుండగా, గరదాబా జంక్షన్ వద్ద ఓ ద్విచక్ర వాహనదారుడు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్నారు. తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్న హైవే పెట్రోల్-3 పోలీసులు హెూంగార్డు సూర్రెడ్డి పేరినాయుడు సహాయంతో బాధితుని కాలుకు కదలకుండా కట్లు కట్టి, రక్తస్రావం తగ్గించే చర్యలు తీసుకున్నారు. అనంతరం, సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం 9 హైవే మొబైల్ వాహనాలకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ సిన్హా తెలిపారు.

పారిశ్రామిక అవకాశాలపై అవగాహన

ప్రజాశక్తి -అచ్యుతాపురం : విద్యార్థులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవకాశాలపై అవగాహన కల్పించారు. సోమవారం స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కాలేజ్‌లో హైదరాబాద్ ఎంఎస్ఎంఇ టూల్‌రూం ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రిన్సిపల్ విజయకృష్ణకాంత్ పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలు, ప్రభుత్వ రాయితీలు, కొత్త వ్యాపారాలకు శిక్షణ, మార్కెటింగ్ అవకాశాలు తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రశాంతి కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఎంఎస్ఎంఇ సమన్వయకర్త కెఎన్ఎస్.ప్రకాష్, ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ దర్మిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయ కృష్ణకాంత్

ఆశా వర్కర్ల సమస్యలపై వినతి

ఎడిఎంహెచ్‌ఒకు వినతిపత్రం ఇస్తున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి-అనకాపల్లి

ఆశా వర్కర్ల సమస్యలపై ఎడిషనల్ డిఎంహెచ్ఓ రమేష్‌కు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 45 వేల మంది ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు అమలు చేయాలని, పనిభారం తగ్గించాలని, యాప్స్ పేరుతో వేధింపులు ఆపాలని, గత ప్రభుత్వ పోరాట కాలంలో ఇచ్చిన ఒప్పందాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 6న విజయవాడలో జరుగు మహాధర్నాకు జిల్లాలో ఆశ వర్కర్స్ వెళ్లనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచుతామని, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలైనా నేటికీ ఆశా వర్కర్ల వేతనాలు పెరగలేదని పేర్కొన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరగడంతో చాలీచాలని ఆదాయంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఆస్పత్రులకు, సర్వేలకు తిరగడానికి ఇచ్చిన జీతంలో సగం డబ్బులు ఖర్చులవుతున్నాయని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువు ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, గత ప్రభుత్వంలో వచ్చిన మినిట్స్ కాపీ జీవోలు విడుదల చేయాలని జరుగు ధర్నలో ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ పార్వతి, జిల్లా కోశాధికారి సూర్యకళ, మంగమ్మ తదితరులున్నారు.

పోలీసుల ఆధ్వర్యాన వ్యాసరచన పోటీలు

కశింకోటలో వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మండలంలోని దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అదనపు ఎస్ఐ ఎన్ భాస్కర్, హెచ్ఎం ఎన్.సత్యారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట పోలీసుల ఆధ్వర్యంలో 'మహిళలు భవిష్యత్తులో లింగ సమానత్వం పొందేందుకు పురుషుల పాత్ర' అన్న అంశంపై విద్యార్థినులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ స్వామినాయుడు, ఎస్ఐ లక్ష్మణరావు, మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొలుగొండ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గొలుగొండ ఎస్ఐ పీ.రామారావు ఆధ్వర్యంలో మండలంలోని జోగంపేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..విద్యార్థినిలు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సరోజిని, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేపల దుకాణాలు కళకళ

-బర్డ్‌ఫ్లూ భయంతో చికెన్ వైపు చూడని మాంసంప్రియులు

-ధరతోపాటు గణనీయంగా పెరిగిన చేపల అమ్మకాలు

చేపల దుకాణం వద్ద గుమిగూడిన జనం

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట

బర్డ్‌ఫ్లూ ఆందోళన నేపథ్యంలో చికెన్ దుకాణాలు వెలవెలబోతున్నాయి. మాంసం ప్రియులు ప్రత్యామ్నాయంగా చేపలు కొనుగోలుపై ఆసక్తి చూపుతుండడంతో ఆయా దుకాణాల్లో రద్దీ పెరిగింది. మండలంలోవడ్డాది బంగారమెట్ట బుచ్చయ్యపేట, రాజాం సీతయ్యపేట తదితర గ్రామాల్లో అధిక సంఖ్యలో ఉన్న చికెన్ దుకాణాలు ఒకపుడు కళకళలాడుతుండేవి. ఇపుడు బర్డ్‌ఫ్లూ భయంతో చికెన్ కొనుగోలుపై ప్రజలు ఆసక్తి చూపడం లేదు సరికదా, భయపడుతున్నారు. దీంతో చేపల తినేందుకు మాంసాహార ప్రియులు ఆసక్తి చూపుతుండడంతో చేపల అమ్మకాలతోపాటు వాటి ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. గతంలో చెరువు చేపలు కిలో రూ. 120 వరకు అమ్మకాలు చేయగా, ఇపుడవి రూ.180కి మించే అమ్మకాలు చేస్తున్నారు. ధరలు విపరీతంగా పెంచినా, ముక్క ఉంటే గానీ ముద్దదిగని మాంసాహార ప్రియులు చేపల కొనుగోలుకు ఎగబడుతున్నారు.

వెంకటేశ్వరస్వామి ఉత్సవాలపై రాంకీ సమీక్ష

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ నెల 10న జరగనున్న అనకాపల్లి దేవుని గుమ్మం శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాల ఏర్పాట్లపై జనసేన అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) సోమవారం సమీక్ష నిర్వహించారు. ఉత్సవానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులు, పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఆలయంలో భవిష్యత్తులో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇప్పటివరకు తీసుకున్న చర్యలు గురించి ఆరా తీశారు. మైనర్ రిపేర్లను యుద్ధప్రాతిపదికన చేయించాలని సూచించారు. విద్యుత్ దీపాలను మెరుగుపరచాలని, బాత్రూములు శుభ్రం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, మంగ ఈశ్వర్, దూలం గోపి, పీలా నాగ శ్రీను, ఎల్లపు శ్రీను, దాడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్

వాహనదారులకు భారీ జరిమానాలు విధించడం సరికాదు : బొడ్డేడ

ప్రజాశక్తి- మునగపాక: ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన పేరుతో వాహనదారులకు భారీజరిమానాలు విధిస్తూ దోపిడికి పాల్పడడం దుర్మార్గమని వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ మండిపడ్డారు. సోమవారం మెయిన్ రోడ్డులోని క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు అమలు పేరిట హెల్మెట్ లేకుంటే రూ.వెయ్యి, డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే రూ.పది వేలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే రూ.ఐదు వేలు ఇన్సూరెన్స్ లేకపోతే తొలిసారిగా రూ.2వేలు, రెండోసారి దొరికితే రూ.4,వేలు జరిమానా విధించడం బాధాకరమన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోగా, అడ్డగోలు జరిమానాల వడ్డన అన్యాయమన్నారు. సంపద సష్టించడం అంటే ఇదేనా అంటూ బొడ్డేడ ప్రశ్నించారు.

జెవిఎస్‌ను అరెస్టు చేయడం సరికాదు

ప్రజాశక్తి-కె.కోటపాడు : నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి అరెస్టు తీరు సక్రమంగా లేదని ఆ పార్టీ మండల కార్యదర్శి గొర్లె దేముడుబాబు పేర్కొన్నారు. కె.కోటపాడులో సోమవారం జరిగిన ఆయన మాట్లాడుతూ ఎల్‌జి పాలిమర్స్ ప్రమాద సమయంలో బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతూ ఆందోళన చేయగా, ఆనాడు కోవిడ్ నిబంధనలు ఉల్లంఘించారన్న పేరుతో సత్యనారాయణమూర్తిపై పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కేసు విషయమై పోలీసులు ఆయన్ను స్టేషన్‌కు పిలిపించి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కేసులో కనీసం రీకాల్ పిటిషన్ వేసుకునే అవకాశం ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు వేచలపు కాసుబాబు, రెడ్డి అప్పలనాయుడు, పొంతపల్లి రామారావు, సీముసిరి సూర్యనారాయణ, రామునాయుడు పాల్గొన్నారు.

నేడు జిల్లాస్థాయి ఎడ్లబండ్ల పోటీలు

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని కొత్తూరు ముత్యాలమ్మపాలెం గ్రామంలో మంగళవారం అభయాంజనేయ స్వామి తీర్థం సందర్భంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి జిల్లాస్థాయి ఎడ్లబళ్ల పరుగు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు భారీ నగదు నజరానా ఉంటుందన్నారు. తీర్థం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

బడ్జెట్‌లో విద్యార్థులు, నిరుద్యోగులకు వంచన

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : విద్యార్థుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తూ,విద్యా రంగంలో ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లు ఉన్నాయని పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షులు పి. విశ్వనాథ్ ఆక్షేపించారు. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పిడిఎస్ఓ ఆధ్వర్యంలో బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. కొఠారి కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా దేశ జిడిపిలో 6 శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా అలా చేయలేదన్నారు .ఉన్నత విద్య, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించకుండా, వేద విద్యకు ప్రత్యేక నిధులు కేటాయింపు, యుజిసి పేరుతో విద్య కేంద్రీకరణకు చర్యలు, కార్పొరేట్లకు ఊతమిస్తూ, రాష్ట్ర స్వయంప్రతిపత్తిని హరించడం వంటి చర్యలకు పూనుకుందన్నారు. పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి, మాట్లాడుతూ రాష్ట్రం బడ్జెట్‌లో పాఠశాల విద్య కేటాయింపులు ఉద్యోగుల వేతనాలు,అలవెన్సులకు మాత్రమే సరిపోతాయన్నారు. తల్లికి వందనం పథకానికి అరకొర కేటాయింపులు చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సతీష్, జానకి, రాకేష్, లక్ష్మణ్, శివ, పాల్గొన్నారు.

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

బాల్య వివాహాలను నియంత్రించాలి

నక్కపల్లిలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-నక్కపల్లి:ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు. మండలంలోని చినదొడ్డిగల్లులో మహిళలతో సంతకాల సేకరణ, విద్యార్థులతో ప్రతిజ్ఞ, క్యాండిల్ ర్యాలీ, బాల్య వివాహాలపై అవగాహన, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎమ్ పాల్గొన్నారు.

కోటవురట్ల:మహిళలు అన్ని రంగాల్లోనూ స్వయం సమృద్ధి సాధించాలని ఎంపిడివో కాశీ విశ్వనాధరావు పిలుపునిచ్చారు. ప్రపంచ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు కనకదుర్గ, హైమావతి ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడివో కార్యాలయం నుంచి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెడుతుందని వాటిని సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రఘురాం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

యలమంచిలి:బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంగన్వాడీ సూపర్వైజర్ రంజాన్ బీబీ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా సోమవారం సోమలింగపాలెం హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మహిళల అభివృద్ధికి గ్రామస్తులంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హెస్కూలు హెచ్ఎం సాయిబాబా, మహిళా పోలీస్ ఇరానీ ఫాతిమా, అంగన్వాడీ కార్యకర్తలు నాగమణి, దూది విజయ, ఎఎన్ఎం మార్తమ్మ, టీచర్లు కిషోర్, సంజీవ కుమార్, పద్మజ, మృత్యుంజయరావు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలో తాళ్ళపాలెంలో ఐసిడిఎస్ ఆధ్వర్యాన సోమవారం జరిగిన మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామస్తులు, గర్భిణులు, బాలింతలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కె.ధనలక్ష్మి, ముత్తా అమ్మాజీ, పడాలా బ్రొమ్మ రామలక్ష్మి, సత్య, ఉమా ఆశా పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది సెక్టార్ పరిధి విజయరామరాజుపేట, వడ్డాది, లోపూడి, బంగారు మెట్ట అంగన్వాడీ కేంద్రాల్లో మహిళా వారోత్సవాలు నిర్వహించారు. చిన్నారులు, మహిళలు కొవ్వొతులతో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఒ పుష్ప దేవి, సూపర్వైజర్ రాజరాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు రాధా, లక్ష్మి, జ్యోతి, అమ్మాజీ, ధనలక్ష్మి, మణి, వరహాలమ్మ, సత్య పాల్గొన్నారు.

మంగళాపురం గ్రామంలో అంతర్జాతీయ

మంగళాపురంలో క్యాండిల్స్ వెలిగించిన టీచర్, ఎఎన్ఎం

మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాలతో అనర్థాలు తలెత్తుతాయని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, మహిళా పోలీస్, ఎంఎల్‌హెచ్‌పి, అంగన్వాడీ టీచర్, ఆశ కార్యకర్త, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మునగపాక : మండలంలోని మునగపాక, తోటాడ జిల్లా పరిషత్ పాఠశాలల్లో అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు సందర్భంగా సోమవారం బాల్య వివాహాల నియంత్రణపై ఐసిడిఎస్ సూపర్వైజర్స్ మీరాబీ, అన్నపూర్ణ బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తోటాడ హెచ్ఎం ఎన్‌వియస్ సోమయాజులు పాల్గొన్నారు.

పద్మనాభం: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రేవిడి సెంటర్‌లో సోమవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సిడిపిఒ శ్రీదేవి ఆధ్వర్యాన రేవిడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వి.శంకరరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, 6, 7, 8, 9 తరగతుల బాలికలు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. మహిళలు, బాలికల హక్కులపై ర్యాలీలో నినాదాలు చేశారు.

టీకాలు వేస్తున్న వైద్యులు

పశువులకు టీకాలు

ప్రజాశక్తి -కోటవురట్ల:పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఈనెల ఒకటో తేదీ నుంచి ప్రారంభించి నట్లు పశుసంవర్థక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నరేష్ తెలిపారు. కోటవురట్ల, మాకవరపాలెం మండలాల్లో ప్రారంభించిన ఈ కార్యక్రమం ఈనెల 30 వరకు కొనసాగుతుందని పాడి రైతులు తమ పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించు కోవాలని సూచించారు. గాలికుంటు వ్యాధి సోకకుండా ఉండేందుకు సద్వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాడాల్, ప్రతాప్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాన్ని ప్రారంభిస్తున్న ప్రధాన అర్చకులు, నాయకులు

వెంకన్న ఉత్సవాలపై ప్రచారం

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ ఉత్సవాలకు సంబంధించి ప్రచారాన్ని సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు, శేషాచార్యులు,ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమ్మడి విశాఖ జిల్లా, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ, కాకినాడ జిల్లా ప్రాంతాల్లోనూ ఆటోల ద్వారా ప్రచారం చేపట్టనున్నారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలకు ఆటోలు బయలుదేరి వెళ్లాయి. ఆలయ ప్రధాన అర్చకులు ప్రసా దాచార్యులు మాట్లాడుతూ, స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఈనెల 9వ తేదీ నుండి అంకురార్పణతో ప్రారంభమవుతాయని, 10న ధ్వజారోహణం, రథోత్సవం, కళ్యాణ మహోత్సవం, 17వ తేదీతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయ పాలకమండల మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, అర్చకులు పవన్, నాయకులు తోలేటి శ్రీనివాసరావు, రవి, దుర్గ పాల్గొన్నారు.

నగదు ఇస్తున్న నాయకులు

బాధితులకు రూ.10 వేల సహాయం

ప్రజాశక్తి - చీడికాడ:మండలంలోని తురువోలు లు గ్రామంలో కంచిపాటు రాము, చొక్కాకుల భగవంతుడుకి సంబంధించిన రెండు పూరిల్లు దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తురువోలు గ్రామ తెలుగుదేశం పార్టీ యువ అధ్యక్షుడు పొత్తుని సురేష్ అగ్ని ప్రమాద బాధితులు ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున ఇరువురికి పదివేల రూపాయలు సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందించిన సురేష్‌కి బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత పాల్గొన్నారు.

ఆలయానికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి- మాడుగుల:మండలంలోని ఎం. కోడూరు గ్రామంలో మోదమాంబ అమ్మవారికి అదే గ్రామానికి చెందిన జమ్ముల కల్యాణం కుమారులు భీమునాయుడు, నాగేశ్వరరావు, రామచంద్రావు దంపతులు కుటుంబ సభ్యులు రూ.10 వేలును ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవిరావుకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మిన రవణ బాబు, గెంజి రాజేష్ కుమార్, పడాల అప్పలనాయుడు, రాయిపు రెడ్డి కొండలరావు, సేనాపతి గణేష్, అప్పాన నాయుడు,మజ్జి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వన్య ప్రాణుల రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి -కొత్తకోట:ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవ వేడుకలు రావికమతం మండలం చీమల పాడు శివారు బంగారుబందల గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం ఫారెస్ట్ రెంజర్ పివి వర్మ మాట్లాడుతూ, వన్య ప్రాణుల రక్షణ మనందరి బాధ్యత అన్నారు. పర్యావరణ పరి రక్షణకు వన్య ప్రాణుల ఆవశ్యకతపై స్థానిక గిరిజనులకు వివరించారు. అడవులను అగ్ని ప్రమాదాల నుండి రక్షించు కోవాలని పేర్కొన్నారు. అటవీ సంపదతో మానవ జీవన పరిణామాలు పెరుగుతాయన్నారు. వాటి పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం కడ గెడ్డ, రొచ్చుపనుకు, పశువులబంద, ములకలపల్లి, చీమలపాడు గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి

ర్యాలీ చేపడుతున్న ఫారెస్టు అధికారులు

కె.గౌతమ్ బాబు, బీట్ ఆఫీసర్ కె. మోహన్‌రావు పాల్గొన్నారు..

వివరాలు నమోదు చేస్తున్న రెవెన్యూ అధికారులు

భూసేకరణ గ్రామాల్లో ఎన్యుమరేషన్ ప్రారంభం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని పెదతీనార్ల, సిహెచ్ లక్ష్మీపురం రెవెన్యూ గ్రామాల్లో రెండవ దఫా భూసేకరణలో భాగంగా జిరాయితీ భూములకు సంబంధించిన వివరాల నమోదును సోమవారం రెవెన్యూ అధికారులు ప్రారంభించారు. సర్వేయర్ సత్తిబాబు, విఆర్ఓ చిట్టిబాబు, రెవెన్యూ సిబ్బంది కలిసి జిరాయితీ భూములకు సంబంధించిన రైతుల పేర్లు, విస్తీర్ణం, సాగు తదితర వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు నరసింహమూర్తి మాట్లాడుతూ, ఇప్పటికే ప్రభుత్వ, డీ పట్టా, సాగు భూముల వివరాలను నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిరాయితీ భూములకు సంబంధించి వివరాలు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయిలో వినికిడి లోపాన్ని గుర్తించాలి

మాట్లాడుతున్న హెచ్ఎం రామారావు

ప్రజాశక్తి- రావికమతం: మండలంలోని మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వంకాయల రామారావు అధ్యక్షతన విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాధం నాయుడులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వంకాయల రామారావు మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయిలోనే శిశువులకు వినికిడి పరీక్షలు నిర్వహించి, గుర్తిస్తే నివారణ సులభం అవుతుందన్నారు. స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు బొడ్డు మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ, ఆరోగ్యానికి సంబంధించి గ్లోబల్ జాయింట్ కమిటీ ఒక నెల వయసులో వినికిడి స్క్రీనింగ్, రెండు నెలల వయసులో ఆడియో లాజికల్ డయాగ్నిసిస్ చేపట్టాలని సూచించిందని అన్నారు. కొంతమంది దంపతులు మూడేళ్ల వరకు పిల్లలు మాట్లాడతారని ఎదురు చూస్తారని, దీంతో ఆలస్యమై చికిత్స చేసే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. అప్పటికి ఫలితం లేకపోతే వినికిడి యంత్రాలను అమరిస్తే శిశువు మాటలు వినగలుగుతాడని తెలిపారు. మండలంలో 18 మంది వినికిడి లోపం గల దివ్యాంగ విద్యార్థులు ఉన్నారని, వారందరికీ గతంలోని ప్రభుత్వం వినికిడి యంత్రాలను ఉచితంగా అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడివాడ హైస్కూల్ ఉపాధ్యాయులు అప్పలనాయుడు, గెంజి నాగేశ్వరరావు, పాపారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వినికిడి దినోత్సవ ర్యాలీ

సీతమ్మధార : ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుండి సత్యం కూడలి మీదుగా సాగింది. ఈ సందర్భంగా డాక్టర్ పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలు శిశువులుగా ఉన్నప్పుడే శబ్దాలకు స్పందిస్తున్నారో లేదో గుర్తించి చిన్నపిల్లల వైద్యులను సంప్రదించి తగు చికిత్స చేయించాలని సూచించారు. వినికిడి లోపాన్ని గుర్తించిన తర్వాత, దాని ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడానికి వీలైనంత త్వరగా తగిన పద్ధతిలో దానిని పరిష్కరించడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ యన్‌సిడి, ఆర్‌బిఎస్‌కె ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్స్, నర్సింగ్ విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీడిపిక్కలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

-గిరిజన రైతుల ఆందోళన

ప్రజాశక్తి- మాడుగుల:జీడి పంటకు మద్దతు ధర పై అసెంబ్లీలో చర్చించి, ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు కె.భవాని తెలిపారు. మండలంలోని అవురువాడ పంచాయతీ కొండవీధి గ్రామంలో సోమవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీడి పంటకు గిట్టుబాటు ధర లేక దళారీల చేతిలో దోపిడీకి గురై తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాణిజ్య పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తుంటాయని, జీడి పంటకు మాత్రం మద్దతు ధర ప్రకటించ లేదన్నారు. జీడిపిక్కలు 80 కేజీల బస్తా వ్యాపారులు ఏడు వేలకు మించి కొనుగోలు చేయలేదని తెలిపారు. ఒక బస్తా జీడిపక్కలు 25 కేజీల పప్పు వస్తుందని, కేజీ 800 కు అమ్మితే 25 కేజీలకు రూ. 20 వేలు వస్తుందని తెలిపారు. వీటన్నింటిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోలం పెద్ద అప్పారావు, కొప్పల తలుపులురాజు, గడబరి కొండమ్మ, పూ, సోలం రాజులమ్మ, అధిక సంఖ్యలో గిరిజన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, రైతులు

ఆందోళన చేస్తున్న నాయకులు, రైతులు

ధాన్యం కొనుగోలు చేయాలి

-రైతులు ఆందోళన

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని గొడిచెర్ల గ్రామంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని పలువురు రైతులు, నాయకులు డిమాండ్ చేసారు. సోమవారం కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైసిపి నేత వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం రాజేష్, వైసిపి నాయకులు అల్లు రమణ, నల్లల రామకృష్ణ తదితరులు రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతుల నుండి పూర్తిస్థాయిలో ధాన్యం సేకరించకుండానే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మూసివేయడం సరికాదన్నారు. ఈ ప్రాంతంలో చాలామంది రైతులు వరి నూర్పులు ఇంకా చేపట్టలేదన్నారు. ప్రస్తుతం అపరాలు సాగులో రైతులు నిమగ్నమై ఉన్నారని, మరికొద్ది రోజుల్లో రైతాంగం వరి నూర్పులు ప్రారంభిస్తారన్నారు. ప్రభుత్వం పునరాలోచించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పొడిగించి, రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

అభినందిస్తున్న ట్రైనీ డిఎస్పి, సిఐ

పవర్ లిఫ్టింగ్‌లో హెడ్‌కానిస్టేబుల్ సత్తా

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ఈ నెల 1, 2 తేదీల్లో పెదగంట్యాడలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కే.శ్రీనివాసరావు గోల్డ్ మెడల్ సాధించారు. విశాఖలో జరిగిన 52 ఏళ్ల మాస్టర్స్ కేటగిరిలో బెంచి ప్రెస్లో 95 కేజీలు, రెడ్ లిఫ్ట్‌లో 110 కేజీల బరువులు ఎత్తి గోల్డ్ మెడల్ సాధించి మొదటి స్థానంలో నిలిచారు. ఈ మేరకు నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ట్రైనీ డీఎస్పీ చైతన్య, రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, టౌన్ సీఐ జీ.గోవిందరావు, రూరల్ ఎస్సై రాజారావు ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించినందుకు సంతోషంగా ఉందని కానిస్టేబుల్ శ్రీనివాసరావు తెలిపారు.

మాట్లాడుతున్న జడ్జి

చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:పోక్సో చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి పి.షియాజ్ ఖాన్ అన్నారు. సోమవారం నర్సీపట్నం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నర్సీపట్నం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పోక్సో చట్టంపై పూర్తిస్థాయి విషయ పరిజ్ఞానం ఉండాలని సూచించారు. డీఎస్పీ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థినిలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రేవతమ్మ, టౌన్ సీఐ గోవిందరావు, ఎస్సైలు, పలువురు పాల్గొన్నారు.

డ్వాక్రా గ్రూపుల పొదుపు సొమ్ము స్వాహాపై విచారణ

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలో కైలాస పట్నం గ్రామ శివారు రాజగోపాలపురం ప్రాంతంలో పలు గ్రూపుల నుండి దాదాపు నాలుగు లక్షల రూపాయల పొదుపు స్వాహా చేశారంటూ సంఘం సభ్యులు ఫిర్యాదు చేయడంతో సోమవారం రాజగోపాలపురం వద్ద వెలుగు సిబ్బంది, బ్యాంక్ అధికారులు విచారణ చేపట్టారు. గ్రామంలో దాదాపు 30 గ్రూపులు ఉండగా రాజగోపాలపురం గిరిజన కాలనీ వద్ద భవాని గ్రూపు నుండి 2.50 లక్షలు, వేణు గ్రూప్ నుండి 1 లక్ష, అక్షయ గ్రూపు నుండి 0.47 నిధులు స్వాహా అయినట్లు విచారణలో వెల్లడయింది. విలేజ్ బుక్ కీపర్ మరియు డ్వాక్రా సంఘ అధ్యక్షులు నిధుల స్వాహా కు కీలక పాత్ర పోషించినట్లు తేల్చారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం కూడా ఉండడం పట్ల విచారణలో సంఘ సభ్యులు బ్యాంకు ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా స్వాహా అయిన సొమ్మును దశలవారీగా చెల్లిస్తామని విలేజ్ బుక్కు కీపర్ తెలపడంతో సభ్యులు శాంతించారు మండల వ్యాప్తంగా డ్వాక్రా సంఘాలలో గ్రూప్ సభ్యులకు తెలియకుండా సంఘ నాయకులు వివో ఏలు రుణ మంజూరు సమయంలో కమిషన్ రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కార్యక్రమంలో ఎస్బిఐ ఫీల్డ్ మాన్ గంగు నాయుడు, సీసీ సత్యవతి, పాల్గొన్నారు.

విచారణ చేపడుతున్న అధికారులు

సునీల్ కుమార్ సస్పెన్షన్‌ను రద్దు చేయాలి

-దళిత సంఘాల ఆందోళన

నర్సీపట్నంలో ఆందోళన చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ఐపీఎస్ పీవీ.సునీల్ కుమార్ సస్పెన్షన్ ఎత్తివేయాలని సోమవారం ఏయిమ్ నర్సీపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దళిత, బహుజన సంఘాలు ఆందోళన చేపట్టారు. సస్పెండ్ చేయడంపై నర్సీపట్నంలో దళిత సంఘాలు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎయిమ్ జిల్లా కోకన్వీనర్ సాల్మన్‌రాజు, బహుజన ఐక్యవేదిక నాయకులు బొట్టా నాగరాజు, గొలుగొండ మండల ఎయిమ్ అధ్యక్షులు చిట్ల అప్పారావు మాట్లాడుతూ, పివి.సునీల్‌కుమార్‌పై కూటమి ప్రభుత్వం నిరంకుశ దోరణితో సస్పెన్షన్ చేసిందన్నారు. తక్షణమే ఆయన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు సరమండ వీరబాబు, జిల్లా కోకన్వీనర్ రావాడ ప్రకాశ్, ఏపీ ఆదివాసీ హక్కుల సాధన సంఘం కన్వీనర్ సంజీవ్, జిల్లా యూత్ వింగ్ కన్వీనర్ అల్లంపల్లి ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు చేపల నాగేశ్వరరావు, జిల్లా డిజిటల్ మీడియా కమిటీ సభ్యులు ఎన్.చిరంజీవి, గొలుగొండ మండల కార్యదర్శి బోడరపు అప్పారావు పాల్గొన్నారు.

దేవరాపల్లి : దళిత ఐపిఎస్ అధికారి పివి.సునీల్ కుమార్ సస్పెన్షన్‌ను వెంటనే రద్దు చేసి, పోస్టింగ్ ఇవ్వాలని మండల అంబేద్కర్ ఆశయ సాధన సమితి కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రం దేవరాపల్లిలో సోమవారం వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్ష, కార్యదర్శులు కాటపల్లి అప్పారావు, పతివాడ నాగభూషణం మాట్లాడుతూ ఒక సీనియర్ ఐపిఎస్ అధికారిని ఈ విధంగా అవమానించడాన్ని ఖండిస్తున్నామన్నారు. దళిత సామాజిక తరగతికి చెందిన వ్యక్తి ఏపీ రాష్ట్రానికి ఎక్కడ డీజీపీ అయిపోతారోనని అక్కసుతోనే సునీల్ కుమార్‌ను కూటమి ప్రభుత్వం సస్పెండ్ చేసిందని ఆరోపించారు. సునీల్ కుమార్ సొంత ఖర్చుతో, తమ పిల్లలను చూడటానికి విదేశాలకు వెళ్లేస్తే, పర్మిషన్ లేకుండా విదేశాలకు వెళ్లారనే నెపంతో సస్పెండ్ చేయడం దారుణమన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం నిజాయితీ ఉన్నా ప్రస్తుత, గత ప్రభుత్వ పాలకులు, ఇతర సివిల్ సర్వెంట్స్ విదేశాల టూర్ షెడ్యూల్స్‌ను బయట పెడితే ఎంత మంది ఎన్ని ఉల్లంఘనలు చేశారో ప్రజలకు తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఉల్లి పరశురాం, ఉల్లి సింహాద్రి, దండ పైడియ్య, యు.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దళిత అధికారులపై వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సిఐడి మాజీ డిజి పివి సునీల్‌కుమార్ సస్పెన్షన్ దారుణమని, దళిత అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు మానుకోవాలని అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కార్యదర్శి గంట కనకరాజు, ఉపాధ్యక్షులు రెల్లి త్రినాథ్ డిమాండ్ చేశారు. సోమవారం ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద మిషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. గత ప్రభుత్వంపై కక్షతో సునీల్‌కుమార్‌పై చర్యలు తీసుకోవడం సరికాదని, వెంటనే సస్పెన్షన్ ఎత్తేయాలని కోరారు.

మొక్కను నాటుతున్న సిడిపిఒ

కెజిబివిలో మొక్కల నాటివేత

ప్రజాశక్తి-గొలుగొండ:స్థానిక కేజీబీవీలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ శ్రీగౌరి మాట్లాడుతూ విద్యార్థినులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబివి స్పెషల్ ఆఫీసర్ సుధ, వెలుగు ఏపిఎం కరుణానిధి, సూపర్‌వైజర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని దిశ విద్యార్థి సంఘం నాయకులు అవినాష్ అన్నారు. సంఘం ఆంధ్రా యూనివర్సిటీ యూనిట్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సంఘం ఆవశ్యకతను తెలియజేశారు. భగత్ సింగ్ తదితర విప్లవకారుల స్ఫూర్తితో నవ సమాజ నిర్మాణం కోసం పనిచేస్తామన్నారు.

ఆంధ్ర వైద్యకళాశాలను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : ఆంధ్ర మెడికల్ కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని కొత్తగా ప్రిన్సిపల్, డాక్టర్ కెవిఎస్ఎస్ సంధ్యాదేవిని ఐఎంఎ విశాఖ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ కేతా ఫణీంద్ర కోరారు. సోమవారం డాక్టర్ సంధ్యాదేవిని తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, అభినందనలు తెలిపారు.